MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్య సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 16-9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ఒంటరి మహిళలే టార్గెట్..



2లో



# నగరంలో నాలాల్లో గల్లంతైన ముగ్గురు వ్యక్తులు

## ఆచూకీ కోసం డీఆర్ఎఫ్ బృందాల గాలింపు

## అఫ్జల్‌సాగర్, వినోబానగర్‌లో పర్యటించిన అధికారులు

## నాలాలపైన ప్రధాన ఆటంకాలు తొలగింపునకు చర్యలు

ముషీరాబాద్ గ్రేటర్ హైదరాబాద్‌లో ఆదివారం కురిసిన వర్షానికి ఇద్దరు మృతిచెందగా, ముగ్గురు గల్లంతయ్యారు. రెండుచోట్ల నాలాల్లో పడి గల్లంతైన వారి కోసం స్టేట్‌డిఆర్ఎఫ్ టీమ్స్ ముమ్మురంగా గాలింపు చర్యలు చేపట్టాయి. రాత్రి నుంచి తీవ్రంగా గాలిస్తున్నప్పటికీ వారి ఆచూకీ దొరకలేదు. ఆదివారం కురిసిన వర్షానికి అఫ్జల్‌సాగర్‌నాలాలో అర్జున్, రాములతో పాటు ముషీరాబాద్ వినోబానగర్‌నాలాలో దినేశ్ అలియాస్ సన్నీ గల్లంతయ్యారు. భారీ వర్షం కురిసి వరద



8లో

# వరస దొంగతనాలకు పాల్పడుతున్న ఆభరణాల దొంగ అరెస్ట్

## 180.06 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం

## 59.21 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం

# బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సేవాపక్షం కార్యశాల.

**కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి.**

**జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్.**



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75 జన్మదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో బిజేపీ మండల అధ్యక్షులు చెవులమద్ది శేఖర్ ఆధ్వర్యంలో సోమవారం బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో భాగంగా ముఖ్య అతిధిలుగా జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం,మాజీ మండల అధ్యక్షులు కట్ట మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కట్ట మహేష్ మాట్లాడుతూ.ఈనెల 25న డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి,అక్టోబర్ 2 గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వరకు పదిహేను రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు.పదకొండున్నర ఏళ్ల నరేంద్ర మోదీ పాలన ఒక స్వర్ణ యుగమని ప్రధాన మంత్రి తో సహా ఏఒక్క మంత్రి పై అవినీతి ఆరోపణలు లేవని పొరుగు దేశాలు సైతం నరేంద్ర మోదీ పాలన లాంటి ఆదర్శ పాలన కావాలని కొనియాడుతున్నారని అన్నారు.ఇలాంటి గొప్ప నాయకుని జన్మదిన వేడుకలు 15 రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అందులో భాగంగా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయాలని వివిధ అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు,చెట్లు నాటడం, స్వచ్ఛ భారత్ లో భాగంగా మండలంలోని పాఠశాలలు ఆలయాల్లో పరిసరాలను పరిశుభ్రం చేయాలని ఆయన సూచించారు. సెప్టెంబర్ 17రోజున తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలతో పాటు విశ్వకర్మ జయంతిని కూడా ఘనంగా నిర్వహించాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను మండలంలోని ప్రతి ఇంటింటికీ తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయకేతనం ఎగురవేసేలా ప్రతిఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేయాలని అన్నారు.అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సింహాచలం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కట్ట క్రాంతి, ప్రధాన కార్యదర్శులు ప్రశాంత్. స్వామి, టౌన్ అధ్యక్షులు సంగం కళ్యాణ్, దళిత మోర్చా అధ్యక్షులు జగదీష్, సిద్దుల, రాజేశం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో నాలాల్లో గల్లంతైన ముగ్గురు వ్యక్తులు

పెద్ద ఎత్తున రావడంతో ఒక్కసారిగా నాలా ప్రహరీ కూలిపోయింది. అదే సమయంలో నాలా గోడకు ఆనుకొన్ని ఉన్న ద్విచక్ర వాహనాన్ని తీస్తూ దినేశ్ నాలాలోకి పడిపోయాడు. స్థానికులు కాపాడటానికి ప్రయత్నాలు చేయగా అవి ఫలించలేదు. సన్నీకి సంబంధించి టూవీలర్ దొరికింది. అయితే తాము ఈ ప్రాంతంలో దాదాపుగా అన్ని క్యాచ్‌పిట్స్ ఓపెన్ చేసినప్పటికీ అందులో ఎక్కడా గల్లంతైన వారి ఆనవాళ్లు కనిపించలేదని డీఆర్ఎఫ్ సిబ్బంది తెలిపారు. ఈ క్రమంలో నాలాలో ప్రవాహ వేగం అధికంగా ఉండడంతో రాత్రి గాలింపు చర్యలకు కొంత ఇబ్బంది జరిగినా..ఉదయం నుంచి మాత్రం ముమ్మురం చేశారు. నాలాలో పడిపోయిన వినోబానగర్ నుంచి మూసీ నది వరకు ముమ్మరంగా గాలింపు చేపట్టినా ఆచూకీ లభ్యం కాలేదు. డీఆర్ఎఫ్ బృందాలు నాలా మలుపులు, ఇరుకు ప్రాంతాల్లో గాలింపు చేపట్టారు. వరద ఉధృతి తగ్గకపోవడంతో గాలింపు అవాంతరాలు ఎదరవుతున్నాయని డీఆర్ఎఫ్ సిబ్బంది తెలిపారు. నాలాలో పడి వరద నీటిలో కొట్టుకుపోయిన దినేశ్ కుటుంబాన్ని ఆదుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బాధితుడి కుటుంబానికి రూ. 20 లక్షల పరిహారం, అతడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతోపాటు డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అఫ్జల్‌సాగర్ మాంగార్ బస్తీ మీదుగా వెళ్లే హబీబ్‌నగర్ నాలా వద్ద నాలాకు ఆనుకుని ఉన్న రాము ఇంట్లోకి వర్షం నీటి కారణంగా నాలా నీరు వచ్చింది. నీటిలో మునుగుతున్న మంచంను తీసుకోవడానికి వెళ్లిన రాము కాలుజారి నాలాలో పడ్డాడు. ఇది గమనించిన అర్జున్ తన మామ రామును కాపాడటానికి చేతిని ఇచ్చాడు. రాము ,అర్జున్ చేతిని బలంగా పట్టుకోవడంతో ఇద్దరు నాలాలో పడి కొట్టుకుపోయారు. వీరి కోసం చేపట్టిన గాలింపు చర్యలు ఫలించలేదు. ఇప్పటివరకు వారి ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఆసిఫ్‌నగర్‌లోని అఫ్జల్ సాగర్ నాలాతో పాటు ముషీరాబాద్‌లోని వినోబానగర్ నాలా పరిసరాల్లో గాలింపు చర్యలను హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందనలు సోమవారం ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. నగరంలో ముగ్గురు వేర్వేరు చోట్ల గల్లంతయ్యారని, వారి విషయంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, మృతదేహాలు దొరికిన తర్వాత నిర్ధారిస్తామని కలెక్టర్ హరిచందన చెప్పారు. ఈ ఘటనపై సీఎం రేవంత్, ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షించారని, మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించామని ఆమె పేర్కొన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ ప్రతీ క్యాచ్‌పిట్‌ను తెరిచి చూసిన తర్వాత వాటిని వెంటనే మూసేయాలని సిబ్బందిని ఆదేశించారు. గాలింపు చర్యలను మిగతాశాఖలతో కలిసి ముమ్మురం చేయాలని, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని సూచించారు. ఈ ప్రమాదాలకు కారణం నాలాల ఆక్రమణలేనని రంగనాథ్ చెప్పారు. నాలాలను ఆక్రమించి నిర్మించడమే కాకుండా వాటి ప్రవాహాన్ని దారి మళ్లించడంతో వరద సాఫీగా సాగడం లేదని, వరద ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న ఒక్కటెండు కట్టడాలనే తొలగిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. నాలాల చెంతన పేదలే ఎక్కువగా ఉన్నందున ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తప్పనిసరై కూల్చివేయాల్సి వస్తే వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపిస్తుందన్నారు. ఈ సమస్య మళ్లీ రాకుండా జీహెచ్ఎంసీకి ప్లాన్ రూపొందించి ఇస్తామని తెలిపారు. నాలాలో పడి యువకుడు గల్లంతైన ప్రాంతాన్ని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. మృతదేహం కోసం గాలింపు ముమ్మరం చేశామని, పల్లం ప్రాంతాల నుంచి మొదలుకొని మూసీ వరకు డీఆర్ఎఫ్ బృందాలు గాలింపు చేపడుతున్నాయని, సాధ్యమైనంత తొందరగా మృతదేహాన్ని వెతికి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు. ప్రతీఏటా వర్షాకాలంలో ఇదే సమస్య తలెత్తుతున్నదని స్థానికులతో పాటు నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ తెలిపారు. ఈ సమస్య మూలాలను వెళ్లి పరిష్కరించాల్సిన అవసరం ఉందని, జీజీహెచ్ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలతో కలిసి అధ్యయనం చేసిన తర్వాతే ముందుకు వెళ్తామని, పేదల నివాసాలు ఉన్నందున కొన్ని జాగ్రత్తలు తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ వారికి తెలిపారు.



# విశ్వకర్మ భగవానుని పంచాహ్నిక యజ్ఞ మహోత్సవాలు

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గాయత్రీమాత విశ్వకర్మ భగవానుని పంచాహ్నిక యజ్ఞ మహోత్సవాలు పురస్కరించుకుని జగిత్యాల జిల్లా లోని గొల్లపల్లి మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలోసోమవారం విశ్వకర్మ భగవానుని పంచాహ్నిక యజ్ఞ మహోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ. త్వష్టబ్రహ్మ మంటప పూజలు సాముహిక విశ్వకర్మ వ్రతం చేయటం జరిగిందాని వారు తెలిపారు.భక్తులకు విషేకర్మ సూక్తం తో మహదాశీర్వచనం. తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించిన్నారు.ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బలభక్తుల కిషన్, పట్టణ అధ్యక్షులు కార్యదర్శిలుపోలుకల రాజగణేష్, దేవరకొండ కర్ణాకర్, కార్యవర్గ కమిటీ సంఘ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ యువజన సంఘం సభ్యులు,స్థానిక రాజకీయ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళలే టార్గెట్..

**చైన్‌స్నాచర్ల అరెస్టు, రిమాండ్**

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్15: ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేసుకొని చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి సంబంధించిన వివరాలను మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి వివరించారు. పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధి గుండ్లపోచంపల్లిలో హనుమాన్‌గడ్డ శ్రీ మేరు దవాఖాన ముందు వాకింగ్‌లో భాగంగా నడుచుకుంటు వెళ్తున్న ఓ మహిళ మెడలో నుంచి గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి పుస్తెలతాడును తెంపుకునే క్రమంలో మహిళ పుస్తెలతాడును వదలకుండా పట్టుకుంది. మరో సగం చైన్‌ను లాక్కొని వెళ్లారు. బాధితురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా సీసీ టీవీల ఆధారంగా సోమవారం కండ్లకోయలో పట్టుకొని విచారించగా చైన్‌స్నాచింగ్ నిందితులుగా తేలారు. వీరిలో ఢిల్లీకి చెందిన అజయ్‌శర్మర్వాల్, రాహుల్ సక్సేనా, రాజేశ్‌కుమార్, సాగర్‌రాంఫాల్‌లుగా గుర్తించారు. అయితే వీరిపై బోయిన్‌పల్లి పీఎస్‌లో ద్విచక్రవాహనాల చోరీకి గురైన కేసులు నిర్ధారణ అయ్యాయని, వారి వద్ద లభించిన నాలుగు తులాల బంగారు గొలుసు రెండు ద్విచక్రవాహనాలు, 4 స్మార్ట్‌ఫోన్‌లు స్వాధీ నం చేసుకొని రిమాండ్‌కు తరలించిన్నట్లు తెలిపారు. పేట్ బషీరాబాద్ ఏసీపీ బాలగంగిరెడ్డి, సీఐ విజయవర్ధన్‌తో పాటు క్రైం టీం పాల్గొన్నారు.

# నిస్వార్థ కమ్యూనిస్టు నాయకుడు ఎల్లంకి శ్రీనివాస్

**మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చన గోని గాలయ్య**

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 15(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవి చెరువు గ్రామంలో సీపీఐ మండల నాయకుడు మాజీ ఎంపీపీ ఎల్లంకి శ్రీనివాస్ 10 వ వర్ధంతి ని ఆయన స్థూపం వద్ద పూలమాలలు వేసి జోహార్లు అర్పించి ఘనంగా నిర్వహించారు. దఈ వర్ధంతి సభలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ శ్రీనివాస్ నిస్వార్థ గల కమ్యూనిస్టు నాయకుడు అని మాట్లాడారు. సాధారణ కుటుంబంలో పుట్టినా, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రాంత అభివృద్ధి కి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన జీవితం యువత కు ఆదర్శమని సమాజానికి వెలుగు పంచేదిశగా శ్రీనివాస్ ఆశయాలు కొనసాగించాలని తెలిపారు. ఈ గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గుండు కిష్టయ్య, కురుమిద్ద లింగయ్య లతో కలిసి భూ పోరాటాలు నిర్వహించి అప్పటి ఎమ్మెల్యే ఉజ్జిని నారాయణరావు చొరవతో అల్లందేవి చెరువు గ్రామంలో ఇంటి నిర్మాణాలు చేయించారని గుర్తు చేశారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని



గాలయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, సీపీఐ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి, సురవి నరసింహ, గుండు నరసింహ, పొట్ట శంకరయ్య, పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, బద్దుల పెంటయ్య, ఈద మల్లయ్య, గడ్డం యాదగిరి, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

–సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి, ప్రజల మధ్య చీలికలు తెస్తున్న బీజేపీ విధానాలను తిప్పి కొడతామని సీపీఐ కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జి పులిజాల పరశురాములు తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సోమవారం కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ సంస్థానంలో వెట్టిచాకిరీ, భావ వ్యక్తికరణపై అంక్షలు, తెలుగు భాషపై అణచివేత, నిరంకుశ ధోరణులు కొనసాగాయని తెలిపారు. తెలుగు భాషా సంస్కృతులను రక్షించేందుకు ఏర్పాటైన ఆంధ్ర మహాసభ నిజాం నవాబ్ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసిందన్నారు. 1946 నుంచి 1951 వరకు రైతులు, ప్రజలు నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిన ఈ పోరాటంలో పది లక్షల ఎకరాల భూమి ప్రజలకు పంచినట్టు తెలిపారు. మూడు వేల గ్రామాలు విముక్తి అయ్యాయని, నాలుగు వేల మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఏనాడు పాల్గొనని బీజేపీ చరిత్రను వక్రీకరించేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. నిజాం, భూస్వాములు, జాగీర్దార్లు, జమీందార్లు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం ప్రజలు విరోచతంగా పోరాడారని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం




ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తుందన్నారు. హక్కుల కోసం పోరాడుతున్న ప్రజలపై నిర్భంధాలను ప్రయోగిస్తుందని, రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను మార్చేందుకు కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు కట్టబెట్టాలనే కుట్రలను తిప్పికొట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి దార దాసు సిపిఐ మండల నాయకులు నేరటి రాజు, బాలయ్య, శ్రీరాములు, అంకూరి పరశురాములు, శివ, రామస్వామి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులు, ఒంటరి మహిళల పెన్షన్ వెంటనే పెంచాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా వికలాంగులు, ఒంటరి మహిళల పెన్షన్ డబ్బులను తక్షణమే పెంచాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగులతో పాటు ఒంటరి మహిళలకు పెన్షన్ డబ్బులను పెంచుతామని హామీలను ఇచ్చి నేటికి అమలు చేయకపోవడంతో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం సోమవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మబ్బు సాయన్న ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కల్వకుర్తి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇబ్రహీంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడుస్తున్న ఎన్నికల సమయంలో వికలాంగులకు రూ. 4వేల నుంచి రూ. 6వేలు, ఒంటరి మహిళలకు రూ. 2వేల రూ. 4వేలకు పెంచుతామన్న పెన్షన్ హామీని మరిచిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వికలాంగులతో పాటు ఒంటరి మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్లకు సన్మానం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఇంజనీర్స్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో పలువురు ఇంజనీర్లను శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలిపారు. సోమవారం విద్యుత్ డిఈ శ్రీధర్ శెట్టి, ఏడిఈ శంకరయ్య, ఏ ఈలు శ్రీనివాస్, మేఘనాథ్, జానకిరామ్, వెంకటేష్, వసంత, అంకిత, రమణి తదితరులను లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుల్లపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో ఎన్నో అద్భుతమైన నిర్మాణాలకు బీజం వేసిన గొప్ప వ్యక్తులు ఇంజనీర్లు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కల్మచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, పోల రాజేందర్, జూలూరు సత్యం, పూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మప్రాణి సొసైటీ కరీంనగర్ వారి అధ్వర్యంలో దమ్మన్నపేటలో హెల్త్ క్యాంపు...




**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలంలో దమ్మన్నపేట రాజోలపల్లి గ్రామంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయటం జరిగింది. గ్రామంలోని 50 మందికి ప్రజలకు రక్త పరీక్షలు చేసి. మందులు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పీ. హెచ్. సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్. ల్యాబ్ టెక్నిషియన్. సురేష్ నాయక్ ఎం పి హెచ్ ఎస్ టీ శారదా. ఎంపీ హెచ్ ఏ . కే. రాజ మల్లేశ్వరి ఆశాలు, సుధా రాణి, లత . గాలి జమున సూపర్ వైజర్ సుదర్శన్. గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకట్ మరియు లింక్ వర్కర్స్ జి. పద్మ కే. సమీర పాల్గనడం జరిగింది.

# ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొప్పు సాయిలు మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన వ్యక్తిగతంగా రూ. 5 వేలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, కో ఆప్షన్ సభ్యులు రుక్మొద్దీన్, నాయకులు దేవయ్య, రత్నం, పరుషరాములు, మాణిక్యం, కృష్ణ, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి**

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 15(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి అన్నారు. నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మోగుదాల యాదగిరి గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ బిక్షం, నాయకులు జక్కిడి యాదిరెడ్డి, రాసాల వెంకటేష్, రాచకొండ గిరి, చిలువేరు వెంకులు పాల్గొన్నారు.

# ప్రపంచ ప్రఖ్యాత ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య

**పంచాయతీరాజ్ శాఖ కల్వకుర్తి డిఈ బస్వలింగం**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తాగు సాగునీటి ప్రాజెక్టులతో పాటు నవభారత నిర్మాణానికి సేవలు అందించిన ప్రపంచ ప్రఖ్యాత ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని పంచాయతీరాజ్ శాఖ కల్వకుర్తి డిఈ బస్వలింగం అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో డిఈ బస్వలింగం మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారతదేశ గొప్ప ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డీఈ బస్వలింగం మాట్లాడుతూ.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రపంచం ప్రఖ్యాతి గాంచిన ఇంజనీయర్ అని అన్నారు. రహదారులు, భవనాలు,వంతెనలు, నీటి ప్రాజెక్టులు వంటి అభివృద్ధి కార్యక్రమాల్లో ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని వారి కృషి వల్లనే గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు సమాజం అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు షబ్బీర్, మహేందర్, దివ్యరాణి, సురేందర్ రెడ్డి, జేటిఓ సుమన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి అంటే ఆగం చేయడమేనా...?

**తెలంగాణ ఉద్యమకారుడు,**

**బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు- ఉప్పు కృష్ణ**




**యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 15(క్రైమ్ మిర్రర్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి త్రిబుల్ ఆర్ రోడ్డు పేరుతో ఔటర్ రింగ్ రోడ్డుకు నిర్దిష్టమైనటువంటి సమాంతరమైనటువంటి దూరం పై స్పష్టమైన అవగాహన లేకుండానే ఇష్టం వచ్చినట్లుగానే రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు ప్రకటన చేయడం జరిగింది ప్రకటన చేసి సంవత్సరాలు గడుస్తున్నా ప్రతిరోజు ఆ రోడ్డు నిర్మాణం పై గందరగోళమైన ప్రకటనలు వస్తున్న ఇప్పటివరకు కూడా నిర్వాసితుల దగ్గరికి వెళ్ళి ప్రజా ప్రతినిధులు కానీ ప్రభుత్వ అధికారులు కానీ వెళ్లకపోవడం బాధాకరం ముందుగా మ్యాపు విడుదల చేశారు తర్వాత ఈ మండలాల నుంచి ఈ గ్రామాల మీదుగా వెళుతుందని ప్రకటన చేశారు తర్వాత ఈ భూముల సర్వే నెంబర్ల నుంచి ఈ రోడ్డు వెళుతుందని అన్నారు నిర్దిష్టంగా నిర్వాసితుల ప్యాకేజీ కి కానివ్వండి నష్టపరిహారానికి ఇవ్వండి కేంద్ర ప్రభుత్వం లేదు రాష్ట్ర ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రకటన ఇంతవరకు రాలేదు అత్యంత విషాదకరమైనటువంటి విషయం ఏమిటంటే రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ కూడా ఈ రోడ్డుమీద మాకు ఎలాంటి సమాచారం లేదు అని చెప్పడం. భూసేకరణ సందర్భం వందలాది కుటుంబాలు లక్షల మంది రోడ్డున పడవేస్తూ అభివృద్ధి అనే అంటున్నారు ఇది చాలదు అన్నట్లుగా దీని పక్కనుండే రైలు మార్గం కూడా అని ప్రకటన చేశారు ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఈ త్రిబుల్ ఆర్ రోడ్డుకు ఒక్కో దగ్గర ఒక్కో విధంగా అంటే నచ్చినట్లుగా ఒక దగ్గర 60 కిలోమీటర్ల దూరం తీసుకున్నారు ఇంకో దగ్గర 30 కిలోమీటర్ల దూరం తీసుకున్నారు ఇంకో దగ్గర 50 కిలోమీటర్ల దూరం తీసుకున్నారు ఒక నిర్దేశమైనటువంటి కార్యాచరణ మాత్రం దీనికోసం జరగలేదు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలానికి ఈ రోడ్డు వచ్చేసరికి ఒక బడా ఫార్మా కంపెనీల కోసం త్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ మార్చాలి అనేది ఇక్కడి రైతుల ప్రధానమైనటువంటి ఆరోపణ ఆందోళన ఈ పరిశ్రమ బయట నుండి రోడ్డు వస్తే భవిష్యత్తులో హెచ్ఎండిఏ పరిధిలో ఉన్నటువంటి రసాయన పరిశ్రమలు తొలగించాలని కూడా డిమాండ్ వస్తుందో ఏమో అన్న కారణంతో పరిశ్రమకు ఎలాంటి నష్టం జరగకుండా పరిశ్రమను రోడ్డు బయటికి భాగానికి వేసే విధంగా కుట్ర జరిగిందనేది ఇక్కడ స్పష్టంగా అర్థం అవుతుంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఔటర్ రింగ్ రోడ్డు నుంచి నిర్దిష్టమైనటువంటి దూరాన్ని అన్నింటిలో ఒకే విధంగా ఉండే విధంగా చూడాలి అదే సందర్భంలో భూములు కోల్పోతే నిర్వాసితులకు బహిరంగ మార్కెట్లో ఉన్నటువంటి దానికి రెండు రెట్లు అదనంగా ఇవ్వాలి వేలాది మందిని రోడ్డుపాలు చేసి ఎవరి ప్రయోజనాల కోసం అభివృద్ధి చేస్తున్నామని ప్రకటన చేస్తున్నారు ప్రభుత్వాలు ముందు స్పష్టం చేయాలి త్రిబుల్ ఆర్ రోడ్డు ప్రకటన వచ్చి సంవత్సరాలు గడుస్తున్న నేటికీ కూడా నిర్వాసితుల తోటి ప్రజా ప్రతినిధులు అధికారులు సంప్రదించకపోవడం బాధాకరం ఉన్నటువంటి రోడ్లను బాగు చేయకుండా కొత్త రోడ్లు ఎవరు మేలు కోసం వేస్తున్నారు హైదరాబాద్ విజయవాడ ప్రధాన రహదారి అడ్డదిడ్డంగా ఉన్నది ఆ ప్రధాన రహదారి మీద ఎక్కడో ఒకచోట ఇంకా కూడా పనులు జరుగుతూనే ఉన్నాయి ఉన్న రోడ్లు బాగు చేయండి కొత్త రోడ్లు తర్వాత చూడవచ్చు చౌటుప్పల్ పట్టణంలో జిఎంఆర్ సంస్థ దాదాపుగా 10 సంవత్సరాల నుంచి ఇంకా సర్వీస్ రోడ్లు చేస్తూనే ఉన్నారు పూర్తి చేయలేదు సర్వీస్ రోడ్లు పూర్తి చేయకుండానే టోల్ ఫీజులు వసూలు చేస్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం దాని గురించి పట్టించుకోరు మాట్లాడరు ఎందుకంటే ప్రజాప్రతినిధులు కానీ అధికారులకు కానీ ఎలాంటి టోల్ ఫీజులు ఉండవు కదా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కొత్త జిల్లాల ఏర్పాటు జరిగింది మండలాల నుంచి ఇంకో మండలానికి డబల్ రోడ్డు ఉందా లేదా ముందు ఆ రోడ్డు చూడండి మండలం నుండి ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు ఉందా లేదా లేకుంటే రోడ్డు వేయండి అదేవిధంగా ప్రతి మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారులను కూడా అభివృద్ధి చేయండి ఉన్న రోడ్లు బాగు చేయకుండా కొత్త రోడ్లు ఎవరికోసం వేస్తున్నారు కాంట్రాక్టర్లు కమిషన్ల కోసం కొత్త రోడ్ల నిర్మాణం కొత్త ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నట్లుగా కనిపిస్తుంది అనేకమందిని రోడ్లమీద వేసి ఎవరికోసం అండి ఈ అభివృద్ధి

**అభివృద్ధి అంటే రోడ్ లేనా**

త్రిబుల్ ఆర్ రోడ్డు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి తప్పని పరిస్థితుల్లో అమలు చేయాలనుకున్నప్పుడు ముందు పాత రోడ్లను బాగు చేయండి తర్వాత ఈ రోడ్లు చేయండి నిర్వాసితులకు ప్రత్యేకమైనటువంటి ప్యాకేజీ ప్రకటించి దానిని అమలు చేయండి తర్వాత పనుల గురించి ఆలోచన చేయండి రోడ్డు వెంట రెండు వందల మీటర్ల వరకు బఫర్ జోన్ ప్రకటించడంలో ఉద్దేశం స్పెషల్ చేయాల్సి ఉంది ఈ రోడ్డు నిర్మాణం వల్ల చాలామంది రోడ్డున పడవలసి వస్తుంది. భూములు కోల్పోవాల్సి వస్తుంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మానవతా దృక్పథం తోటి ఈ ప్రాజెక్టుపై పునః పరిశీలన జరపాలి దానితో పాటుగా నిర్వాసితులకు పెద్ద ఎత్తున లాభం చేసేటట్టుగా అయితేనే ప్రాజెక్టును ముందుకు వెళ్లాలని చెప్పేసి ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం

# ఆలయ నిర్మాణానికి సుంకిరెడ్డి ఆర్థిక సహకారం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** వెల్దండ మండలం కొట్ర గ్రామంలో నూతనంగా విగ్రహ ప్రతిష్టాపన పూర్తి చేసుకున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు. 41వ రోజు పూజా కార్యక్రమంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు రెండవ విడతగా రూ.ఒక లక్ష చెక్ ను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధితో పాటు దేవాలయాల అభివృద్ధి కూడా ప్రజలలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువస్తుందనీ, గ్రామ దేవాలయాలు సాంప్రదాయాలకు ప్రతీకలని, వాటి అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయ అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు గత పర్యటనలో మొదటి విడతగా ఆలయానికి గ్రిల్స్ నిర్మాణానికి ఒక లక్షా ఇరవై వేల రూపాయలు సహకారంతో పాటు. నిర్మాణం పూర్తయి విగ్రహ




ప్రతిష్టాపన జరిగిన శుభ సందర్భంగా సోమవారం లక్ష రూపాయల చెక్కు అందజేశారు. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని చెప్పారు. గ్రామస్తులు, దేవాలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి దేవాలయ అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో ఇచ్చిన హామీ మేరకు రెండు విడతలుగా రూ.2,20,000లు సహకారం అందించిన సుంకిరెడ్డి ఎల్లపుడు ఈ కార్యక్రమంలో.. మాజీ ఎంపీటీసీ రాములు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్న మతోన్మాద బిజెపి

- నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల స్ఫూర్తితో మనువాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపు



**భువనగిరి, సెప్టెంబర్ 15(క్రైమ్ మిర్రర్):** స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింల ప్రజల మధ్యన జరిగిన మత ఘర్షణగా చిత్రీకరించడానికి మతోన్మాద బిజెపి ప్రయత్నిస్తుందని నాటి చరిత్రనే పూర్తిగా వక్రీకరిస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ విమర్శించినారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల స్ఫూర్తితో మనువాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని నందనం గ్రామంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆనాటి పోరాటయోధుడు అమరజీవి కామ్రేడ్ కొల్లూరి పోచయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం వారి సతీమణి చంద్రమ్మ కి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా నర్సింహ్మ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ పల్లెల్లో భూసాముల, జమీందారుల, జాగిర్దారుల దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అన్ని వర్గాల ప్రజలు కుల మతాలకతీతంగా సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని తెలిపారు. సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు ముందుండి ఉద్యమాన్ని నడిపి తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని తెలియజేశారు. ప్రధానంగా గ్రామాలలో భూస్వాములు, జమీందార్లు, దేశ్ముకుల దోపిడీకి అణిచివేతకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని, భూస్వాముల దగ్గర ఉన్న భూములను పేదలకు పంచాలని, వెట్టి చాకిరి పోవాలని సబ్బండ జాతులతో పాటు వృత్తిదారులను ఐక్యం చేసి పోరాడిన చరిత్ర ఎర్ర జెండాలదని అన్నారు. తెలుగు భాష అభివృద్ధి కోసం, కౌలుదారులకు రక్షణ కల్పించాలని, శిస్తును రద్దు చేయాలని ఉద్యమించిన చరిత్ర కూడా కమ్యూనిస్టులకు ఉన్నదని అన్నారు. ఆనాడు రైతాంగాన్ని దోచుకున్న భూస్వాములు, ప్రజలు పీడించినవారు దొరలు కూడా హిందువులేనని వీరికి అండగా నిలిచినా రజాకారులనేత ఖాసిం రజ్వీ ముస్లిం మతోన్మాదని, నిరంకుశ నిజాం రాజు కూడా ముస్లిమేనని హిందూ భూస్వాములు, ముస్లిం రాజు, రజాకార్లూలు కలిసి తెలంగాణ ప్రజలను పీడించడానికి దోపిడీ చేయడానికి మతం అడ్డు రాలేదని పరస్పరం బాగా సహకరించుకున్నారని తెలిపారు. వీరి దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రజలు మత భేదాలు పక్కనపెట్టి ఐక్యంగా తిరగబడ్డారని ఈ చరిత్రను బిజెపి తెలుసుకోవాలని అన్నారు. నాటి పోరాటంలో బలైన మఖ్దూమ్ బందగి, కలం యోధుడు సోయాబుల్లాఖాన్, మఖ్దూం మోహినుద్దీన్ లాంటివారు ముస్లింలేనని తెలిపారు. నాటి పోరాటంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ పాత్రలేదని ఏనాడు ఉద్యమంలో పాల్గొనలేదని చరిత్ర లేని చరిత్ర లేని మతోన్మాదులు చరిత్ర కలిగిన ఎర్ర జెండా పార్టీలను, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించడం చాలా దారుణమని ఈ బీజేపీ యొక్క తప్పుడు పద్ధతులను గ్రామ గ్రామాన ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొల్లూరి పోచయ్య గారి స్ఫూర్తితో మరో మారు భూ పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మాజీ మండల కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ , మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మండల నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, జిట్ట అంజిరెడ్డి, కొండపురం యాదగిరి, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్ధిరాజు, గ్రామ మాజీ సర్పంచ్ మోలుగు రాములమ్మ , గ్రామ నాయకులు, ప్రజలు కొండపురం పాల్, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, కొండపురం శ్రీను, పొట్ట పెంటయ్య, మోలుగు బిక్షపతి, నాగరాజు, కొండపురం భాగ్యలక్ష్మి, కిష్టమ్మ, పద్మ, అల్లంపెల్లి సుగుణ, పోలపాక గణేష్, కొల్లూరి రాణి తదితరులు పాల్గొన్నారు.




## లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో ఘనంగా హిందీ దివాస్ కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** సోమావారం స్థానిక లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో హిందీ దివాస్ నీ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సంజిత్ కుమార్ మాట్లాడుతూ మన జాతీయ భాష(నేషనల్ ల్యాంగ్వేజ్)గా పేరుగాంచిన "హిందీ" భాషకు సెప్టెంబర్ 14న ఓ ప్రత్యేకత ఉంది. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14ను "హిందీ దివస్" (హిందీ దినోత్సవం)గా జరుపుకుంటారు. ఇందుకు గల కారణం 1949వ సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీన హిందీ భాషను అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించింది. అప్పటి నుండి ఈ తేదీను హిందీ దివస్‌గా జరుపుకోవడం ఆనవాయితీ. ఈ భాష ఇండో యూరోపియన్ భాష సంతతికి సంబంధించిన ఇండో–ఆర్యన్ శాఖకు చెందినది. హిందీ అంటే "పర్షియన్ కానుక" అని అర్థం. హిందీ భాష చాలావరకూ సంస్కృతం నుంచి గ్రహించబడినది. అయితే కాలక్రమంలో ఉత్తర భారతదేశంలోని ముస్లిం ప్రభావం వల్ల పర్షియన్, అరబిక్, టర్కిష్ పదాలు హిందీలో చేరి ఉర్దూ భాష ఆవిర్భవించింది. అని విద్యార్థులకు తెలియజెప్పారు. అదేవిదంగా హిందీ దీవాస్ రోజున హిందీ బోధించే ఉపాధ్యాయులను సన్మానించారు అదేవిదంగా, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత , ఉపాద్యాయుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

## పొట్ల చెరువు రుద్రాణష్ మొదటి జన్మదిన వేడుకలో పాల్గొన్న

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూరం, సెప్టెంబర్ 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరం మండల కేంద్రానికి చెందిన బాలయ్య– అండాలు కుమారుడు పొట్లచెరువు–గిరిబాబు– జ్ఞానేశ్వర్ దంపతుల కుమారుడు రుద్రాణష్ మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని రుద్రాణష్ ని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాచకొండ రమేష్ బాబు, బిఆర్ఎస్ నాయకులు ఉప్పల శ్రీనివాస్, ఉప్పల ఆంజనేయులు, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, లింగంపల్లి జంగయ్య, కొలుకులపల్లి యాదగిరి, ఉప్పల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## పోక్సో కోర్టు సంచలన తీర్పు

- మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో 21 ఏళ్లు కారాగార శిక్ష విధించిన కోర్టు
- బాధితురాలకి 10 లక్షలు నష్టపరిహారం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం లో 2018లో చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన దోమల రాములు పై కేసు నమోదయింది బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది . ఎనిమిదేళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం పోక్సో కోర్టు న్యాయమూర్తి రోజా రమణి నిందితునికి జైలు శిక్ష 21 ఏళ్లు, 30,000 జరిమానా మరియు 10 లక్షలు నష్ట పరిహారం అందించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది



## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన ఏర్పుల అంజమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత– నరసింహ గౌడ్ పాల్గొని, ఎమ్మెల్యే వేముల వీరేశం తెలపడంతో 5000 ఆర్థిక సాయం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చీమల వీరేశం ,టేకుల అంజిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కాటం సత్తయ్య, అంతటి శోభా వెంకటేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడబోయిన సత్తయ్య ,దేశబోయిన మల్లేష్, అంశాల శ్రవణ్ కుమార్, గోలి అరవింద్, గోలి నరేష్ ,ఉంగరాల పటేల్, మరగాని అశోక్ ,ఏర్పుల రామలింగయ్య, తాటికొండ రాజు గోలి సురేష్ తదితరులు పాల్గొన్నారు




## ఈనెల 17న బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఈనెల 17న కల్వకుర్తి పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు బీజేవైఎం జిల్లా కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి తెలిపారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్ అధ్యక్షతన బీజేవైఎం జిల్లా కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి బీజేవైఎం పట్టణ ముఖ్య నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 17న దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని బస్సు బస్ డిపో పక్కన మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రక్తదాన శిబిరంలో ఆరోగ్యవంతంగా ఉన్న యువతీ యువకులతో పాటు బీజేపీ కార్యకర్తలు నరేంద్ర మోడీ అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యకుడు బోడ నర్సింహ, మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్,సీనియర్ నాయకులు కృష్ణగౌడ్, అంజన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు అభిలాష్ రెడ్డి, చందు ముదిరాజ్, బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శి నాప శివ, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు పానుగంటి శివ, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ రాజశేఖర్, నాయకులు వెంకటేష్,అరవింద్ రెడ్డి, లక్ష్మీ నరసింహ, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ డ్రెస్ మెటీరియల్ అందజేత

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, పెద్ద కాపర్తికి చెందిన కీ,,శే గంట్ల రామ్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు పాఠశాలకు 15000 వేల రూపాయలతో నూతన స్పోర్ట్స్ డ్రెస్ మెటీరియల్ అందజేశారు. వారి కుమారులు గంట్లనరేందర్ రెడ్డి ,గంట్ల సురేందర్ రెడ్డి, గంట్ల మధు సూధన్ రెడ్డి, అందించినటువంటి సహకారానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ , ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు



# బీజేపీ పట్టణ కార్యశాల కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** భారతీయ జనతా పార్టీ చిట్యాల పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో చిట్యాల వ్యవసాయం మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన సేవాపక్షం పట్టణ కార్యశాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి చిట్యాల పట్టణ ఇంచార్జ్ జిల్లా ఉపాధ్యక్షులు మైల నరసింహ మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా పక్షం రోజులు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 రోజున చిట్యాల కనకదుర్గ సెంటర్లో రక్తదాన శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేయాలనీ అలాగే సెప్టెంబర్ 27, దివ్యాంగులకు వారి ప్రతిభను గుర్తించి సన్మానం చేయాలనీ,దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రతి బూత్ లో మొక్కలునాటిపర్యావరణాన్ని కాపాడాలని కోరారు,సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి బూతుల్లో జాతీయ జెండా ఆవిష్కరణ చేయాలని సూచించారు. సెప్టెంబర్ 18న స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించాలని అక్టోబర్ 2 తారీకు గాంధీ జయంతి లాల్ బహుదూర్ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలి పిలుపునివ్వడం జరిగింది అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ మాట్లాడుతూ మునిసిపల్ కేంద్రం లో గల అన్ని వార్డ్ లో గల ప్రజా సమస్య ల మీద నిరంతరం పోరాటం చేస్తూ చిట్యాల పట్టణ కేంద్రలో అనేక సేవ కార్యక్రమం లు చేస్తు రాబోయే మునిసిపల్ ఎన్నికలలో అన్ని వార్డ్ లో పోటీ చేసి గెలిచే



విందాగా ప్రతి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో సేవ పక్ష పట్టణ కన్వీనర్ గా చికిలం మెట్లకో కన్వీనర్ గా జయరావు రామ కృష్ణ జిల్లా పార్టీ నియమించింది అని పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎస్సీ రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ , బీజేపీ సీనియర్ నాయకులు కన్నీబోయన మహలింగం , మాజీ జిల్లా కార్యదర్శి బోడిగే అశోక్ , బీజేపీ నాయకులు కునూరు సంజయ్ దాస్ , పల్లె వెంకన్న ,పట్టణ ప్రధాన కార్యదర్శి ,కందటి చంద్ర రెడ్డి, సుంచు శ్రీను, ఈడుదల మల్లేష్ ,కన్నీబోయన మురళి ,దామరోజు నాగరాజు, వైరాల రాహుల్ ,బెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు..

# భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభ

- నూతన కార్య వర్గం ఎంపిక

**సుక్క నరసింహ (మండల అధ్యక్షులు), వడ్డేపల్లి శంకర్ (కార్యదర్శి**

- పాల్గొన్న సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఇండ్ల నిర్మాణంలో వాడే ముడి సరుకల ధరలు భారీగా పెరగడంతో మధ్య తరగతి ప్రజలు, చిన్న స్థాయి బిల్డర్ లు నిర్మాణ పనులు మానేయటంతో, భవన నిర్మాణ కార్మికులు పనులు కోల్పోయారని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు.చిట్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో సోమవారం నాడు జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భవన నిర్మాణ రంగంలో 55 సంవత్సరాలు దాటిన కార్మికులకు రూ.9000/- పెన్షన్ ఇవ్వడంతో పాటు,పనిముట్ల కొనుగోలు కి ఆర్థిక సహకారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లాలో పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల క్లైములను తక్షణమే ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం చిట్యాల మండల భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ను ఎన్నుకున్నారు తెలిపారు.నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలు గా సుక్క నర్సింహా,వడ్డేపల్లి శంకర్, ఉపాధ్యక్షులు లుగా దోర్నాల సంజీవ,చిర్రబోయిన గట్టయ్య,సహాయ



కార్యదర్శిలుగా వలిగొండ పరమేష్,బాతరాజు గోపాల్, కోశాధికారిగా మాదరబోయిన వెంకన్న లతోపాటు మరో ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు బండ నర్సింహ,జె సత్య నారాయణ,ఉప్పలపల్లి లింగస్వామి,ఎరసాని రాములు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల విద్యా ప్రమాణాల అభివృద్ధికి ఉపాధ్యాయులు ప్రత్యేక బోధన అభ్యసనాలతో కృషి చేయాల్సిన అవసరం ఉందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని శ్రీపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను డిఇఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు రికార్డులను పరిశీలించి, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. రోజువారి మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని డీఈఓ విద్యార్థులతో ఆరా తీశారు.



# నేటి విద్యార్థులకు డిజిటల్ ఎడ్యుకేషన్ అవసరం.

## కంప్యూటర్ విద్యను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## నైపుణ్య విద్య కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి. పద్మావతి రెడ్డి

**కోదాడ సెప్టెంబర్ 15 క్రైమ్ మిర్రర్:** కోదాడ: నేటి విద్యార్థులకు డిజిటల్ ఎడ్యుకేషన్ అవసరమని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు నైపుణ్య విద్య కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్, అన్నారు సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వారు కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి, మాట్లాడినారు. విద్యార్థులకు నైపుణ్యమైన విద్యను అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాఠ్యాంశాల బోధనలో ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) విద్య అనుసంధానం చేయాలి నేటి పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు సాంకేతికత డిజిటల్ ఎడ్యుకేషన్ అవసరమని తెలిపారు. సాంకేతికత నైపుణ్యమైన విద్య కోసం డి ఎం ఎఫ్ టి(డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ట్రస్ట్) నిధుల ద్వారా విడుదలైన 20 లక్షల రూపాయలతో పాఠశాలలో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు . ప్రతి విద్యార్థికి కంప్యూటర్ బేసిక్ లెర్నింగ్ కోసం మాస్టర్ ట్రైనీ స్ ద్వారా హ్యాండ్ బుక్ ను అందించనున్నట్లు తెలిపారు అలాగే మండల విద్యాధికారి సలీం షరీఫ్ మాట్లాడుతూ. పాఠశాలలో సాంకేతికత విద్యాభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి జిల్లా కలెక్టర్ గారు చేస్తున్న కృషికి క కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషి తో పాఠశాల విద్య అభివృద్ధి కోసం మరింతగా కృషి చేయనున్నట్లు




తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, ఎమ్మార్వో వాజిద్అలీ, టిపిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రమాదేవి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## క్రిస్టియన్ మైనార్టీలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: పాస్టర్ యేసయ్య

**కోదాడ సెప్టెంబర్ 15 క్రైమ్ మిర్రర్:** కోదాడ: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు క్రిస్టియన్ మైనారిటీలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పెద్దపీట వేస్తుందని కోదాడ నియోజకవర్గ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ యేసయ్య అన్నారు సోమవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రిస్టియన్ మైనారిటీ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి శ్రీనివాస్ నాయక్ , దున్న శ్యామలకు క్రిస్టియన్ సంఘ నాయకులు ఘనంగా స్వాగతం పలికి పూల బొక్కెతో సత్కరించారు ఈ సందర్భంగా పాస్టర్ యేసయ్య మాట్లాడుతూ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రిస్టియన్ మహిళ శక్తి కార్యక్రమం ద్వారా పేద క్రిస్టియన్ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ పంపిణీ చేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు కోదాడ ఎమ్మెల్యే క్రిస్టియన్ల అభివృద్ధికి అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిప్పా ప్రభువు వారి నాయకత్వాన్ని బలపరిచి వారికి ఆయుష్షు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోదాడ నియోజకవర్గం క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు యేసయ్య పాస్టర్ దీవించారు .

## ఆర్ఎంపీ వైద్యం వికటించి విద్యార్థిని మృతి

**కోదాడ, సెప్టెంబర్ 15క్రైమ్ మిర్రర్ :** కోదాడ : ఆర్ఎంపి వైద్యం వికటించి విద్యార్థిని మృతి చెందిన ఘటన చిలుకూరు మండల పరిధిలోని బేతవోలు గ్రామంలో చోటుచేసుకుంది.



బడే సాహెబ్, బంధుమిత్రులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% నడిగూడెం కస్తూర్బా స్కూల్లో సుహాన (13) 8వ తరగతి చదువుతుంది. మూడు రోజుల క్రితం జ్వరం వస్తుందని ఇంటికి వచ్చింది. గ్రామంలో ఆర్ఎంపి డాక్టర్ ను ఆశ్రయించగా జ్వరానికి సంబంధించిన టెస్టులు చేపించుకొని రమ్మని తెలిపారు. టెస్టులన్నీ ఆర్ఎంపి డాక్టర్ కు చూపించగా ఎక్కువ మోతాదులో ఇంజక్షన్ ఇవ్వడంతో అక్కడికక్కడే ఫిట్స్ వచ్చి మృతి చెందిందని మేనమామ బడే సాహెబ్ అన్నారు.

## పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ

**కోదాడ సెప్టెంబర్ 15 క్రైమ్ మిర్రర్:** కోదాడ: మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు కోదాడ పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు పేద విద్యార్థులకు విద్యే వజ్రాయుధమని విద్యకు పేదరికం లేదని అందుకు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు పాఠశాల అభివృద్ధికి పాఠశాల విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఏ విమల కుమారి ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## దసరా కల్లా యాసంగి వరి బోనస్ రైతుల ఖాతాలలో జమ చేయాలి

### బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి



**క్రైమ్ మిర్రర్ కొందుర్గు::** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన యాసంగి వరి పంట బోనస్ క్వింటాలుకు 500 రూపాయలు దసరా పండగలోపు రైతుల ఖాతాలో జమ చేయాలని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి డిమాండ్ చేశారు. ధాన్యాన్ని సేకరించి నాలుగైదు నెలలు గడుస్తున్న ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన బోనస్ ను విస్మరించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ప్రాణ సంకటంగా మారిందని, ప్రభుత్వం ఇస్తామన్న ఏ హామీని సకాలంలో అందజేయక రైతులను అప్పుల కూపంలోకి నెట్టుతుందని దుయ్యబట్టారు. రైతు కన్నీరు పెట్టిన ఏ రాజ్యం బాగుపడదని రైతు ఉసురు ఊరికే పోదని, రైతు బాగుంటేనే మీ పొట్ట బాగుంటుందనేది గ్రహించాలని అన్నారు. బోనస్ డబ్బులు దసరాలోపు విడుదల చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు.

## పెన్షన్లు పెంచాలి అని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన

- తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత
- 23 న మునుగోడు కు మందకృష్ణ మాదిగ రాక
- నియోజకవర్గ అధ్యక్షుడు మేడి శంకర్ మాదిగ



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు వికలాంగులు,పెన్షదారులు,పెన్షన్లు పెంచాలి కోరుతూ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యములో నిరసన తెలిపారు..ఈ సందర్భంగా ఇంచార్జీ తహశీల్దార్ నరేష్ కు వినతిపత్రం అందజేశారు.. ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇంచార్జీ మేడి శంకర్ మాదిగ పాల్గొని మాట్లాడారు. వికలాంగులకు 4000 నుండి 6000 రూ ,వృద్ధులకు వితంతులకు 2000 నుండి 4000 రూ పెంచాలని, కదలలేనటువంటి వికలాంగులకు 15 వేలు ఇవ్వాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.. కొత్త పెన్షన్లు ఇవ్వాలన్నారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పందుల అంజి ఆధ్వర్యములో జరిగిన నిరసన కార్యక్రమములో ఎమ్మార్పీఎస్ నాయకులు పందుల లక్ష్మణ్,బోయపర్తి యాదయ్య,దుబ్బ విజయభాస్కర్ రెడ్డి ,ప్రభాకర్,సింగపంగ నరేష్, విహెచ్ పీఎస్ నాయకులు సహదేవులు,దొమ్మాటి సత్యనారాయణ, మండల నాయకులు పాల్గొన్నారు.







## ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా

**చండూరు, క్రైమ్ మిర్రర్:** వికలాంగుల పెన్షన్ 4000 రూపాయల నుండి 6000 రూపాయలు పెంచాలని నేత, గీత, బీడీ కార్మికులు, వితంతువులు వృద్ధులు, ఒంటరి మహిళలకు 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెంచాలని కండరాల క్షీణత కలిగినటువంటి వాళ్లకు 15 వేల రూపాయలు పెంచాలని దరఖాస్తు చేసుకున్న వాళ్లకు కొత్త పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సోమవారం చండూరు ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వయించారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆకారపు యేసు మాదిగ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎస్ పి జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్, ఎమ్మార్పీఎస్ చండూరు పట్టణ అధ్యక్షుడు ఇరిగి చరణ్, గంటెకంపు విజయ్ కుమార్, గంటెకంపు ఆదాము , గ్రామశాఖ అధ్యక్షుడు ఆకారపు గణేష్, పార్వతమ్మ, లక్ష్మమ్మ, రాములమ్మ, బరిగల మారెమ్మ, పద్మమ్మ, దాసరి సువర్ణ, లక్ష్మయ్య, దండు వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది.ద


## బొట్ట శివను పరామర్శించిన కోట రమేష్

**గట్టుప్పల, క్రైమ్ మిర్రర్:** కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ట శివకుమార్ హార్ట్ సర్జరీ తర్వాత తన స్వగ్రామము నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం తెరట్ పల్లి గ్రామము లోని ఆయన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా ఆయనను సోమవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్. మాట్లాడుతూ త్వరగా కోలుకొని అంటరానితనం నిర్మూలన కోసం కుల నిర్మూలన కోసం మళ్లీ పోరాటాలోకి రావాలని ఆశిస్తున్నాను. శివకుమార్ విద్యార్థి దశ నుండే అనేక ఉద్యమాలు ఆకర్షితులై ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర శివకుమార్ ఉన్నది భవిష్యత్తులో త్వరగా కోలుకొని పోరాటాల్లో పాల్గొనాలని ఆశిస్తున్నాను. ఆయనతోపాటు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, పేరుమండ్ల రాంబాబు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వరస దొంగతనాలకు పాల్పడుతున్న ఆభరణాల దొంగ అరెస్ట్

**కోదాడ సెప్టెంబర్ 15 క్రైమ్ మిర్రర్:** కోదాడ: అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన బండ్ల భాస్కర్ మండల పరిధిలో ఉన్న గ్రామాలలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ సోమవారం ఖానాపురం గ్రామంలో రామాలయ వద్ద నిలబడి ఉండగా పెట్రోల్ నిర్వహిస్తున్న అనంతగిరి పోలీసులను చూసి పారిపోతుండగా అనుమానంతో పట్టుకొని తనిఖీ నిర్వహించగా బంగారు ఆభరణాలను గుర్తించి స్వాధీనం పరుచుకొని అరెస్టు చేశారు ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని రూరల్ సీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో కోదాడ డి.ఎస్.పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి పాల్గొని కేసు వివరాలను తెలిపారు బండ్ల భాస్కర్ ఖానాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మల్టీ పర్పస్ వర్కర్ గా ఖాళీ సమయాలలో తాపీ మేస్త్రి పనులకు వెళ్లేవాడని తెలిపారు 18 నెలల కింద భాస్కర్ తల్లిదండ్రులు చనిపోయారని పిల్లల చదువులకు కుటుంబం గడుపుకోవటం కష్టంగా ఉండటంతో గ్రామములో తాళాలు వేసిన ఇళ్లల్లో దొంగతనాలు పాల్పడే వాడడని తెలిపారు ఇలా దొంగతనాలకు పాల్పడుతూ బంగారు ఆభరణాలలో కొంత బంగారాన్ని కోదాడలో గల ఫైనాన్స్ కంపెనీ బ్యాంకులలో యందు తాకట్టు పెట్టి లోన్ తీసుకొని ఖర్చులకు వాడుకుని కుటుంబాన్ని వెళ్ళ తీసుకునేవాడని తెలిపారు సోమవారం తన వద్ద ఉన్న బంగారాన్ని మరల కోదాడ తాకట్టు పెట్టేందుకు వెళుతుండగా ఖావపురం గ్రామంలో రామాలయం వద్ద నిలబడి ఉన్నాడని అనంతగిరి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పోలీసులను




చూసి పారిపోతుండగా అనుమానంతో వెంబడించి భాస్కర్ ని పట్టుకొని విచారించగా తాను దొంగతనాలకు పాల్పడుతున్నట్టు ఒప్పుకున్నాడని తెలిపారు సోమవారం భాస్కర్ వద్ద నుండి 180. 06 గ్రాముల వెండి ఆభరణాలు 59.15 గ్రాముల బంగారు ఆభరణాలను ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారని తెలిపారు భాస్కర్ వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సత్తు ఆరు లక్షల 18 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు భాస్కర్ ను రిమాండ్ కి తరలించారు కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగం ఆధ్వర్యంలో నేరస్తుని చాకచక్యంగా పట్టుకున్న అనంతగిరి ఎస్సై ఎం.నవీన్ కుమార్ , సిబ్బంది ఎం. రామారావు, ఏ. నిరంజన్, పి.ఏడు కొండలు మరియు సి.హెచ్. నరసింహారావు కోదాడ డి.ఎస్.పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి అభినందించారు

# జర్నలిస్టులపై పెడుతున్న అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలి



చండూరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన వెంకన్న

**చండూరు, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై పెడుతున్న అక్రమ కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని చండూరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లోని ఖమ్మం ఉమ్మడి జిల్లా టీ న్యూస్ బ్యూరో చీఫ్ సాంబశివ రావు పై ఖమ్మం పోలీసులు అక్రమ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం చండూరు మండల కేంద్ర%శీ%ల్లో వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులతో కలిసి చండూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో,నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజంలో ఉన్న సమస్యలను మరియు తప్పు ఒప్పులను వెలికితీస్తున్న జర్నలిస్టులను ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేయడం ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న అతి ముఖ్యమైన సమస్య యూరియా.రైతులు యూరియా దొరకక తెల్లవారుజాము నుండి ఎండకు వానకు సహకార బ్యాంకుల వద్ద గ్రోమోర్ కేంద్రాల వద్ద లైన్లు నిలబడి కొంతమంది చనిపోవడం జరుగుతుంది. ఇలాంటి అనేక సమస్యలను ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో ఇంచార్జ్ సాంబశివరావు వెలికి తీసి ప్రభుత్వం పై ఒత్తిడి తేవడం వల్ల ఆయనను అక్రమంగా అరెస్టు చేసి నాన్ బెలబుల్ వారెంట్ ఇష్యూ చేసి జైల్లో పెట్టడం ప్రభుత్వానికి ఇది తగదు అని హెచ్చరించారు. ఒకవైపు రైతులను ప్రజలను సమస్యల గురించి ప్రశ్నిస్తే ఇంకొక వైపు ప్రజాస్వామ్యంలో నాలుగో పిల్లర్గా ఉన్నటువంటి మీడియా జర్నలిస్టులను కేసులు పెట్టి గొంతు నొక్కాలని చూస్తే సహించేది లేదని, ఇలాంటి అక్రమ కేసులకు జర్నలిస్టులు భయపడతారని అనుకోవడం ప్రభుత్వం అవివేకం అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులపై ఎలాంటి అక్రమ కేసులు పెట్టి ఒత్తిళ్లకు గురిచేసిన భయపడేది లేదన్నారు. అదేవిధంగా చండూరు ప్రెస్ క్లబ్ సలహాదారులు రాపోలు ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి తెలియపరుస్తున్న జర్నలిస్టులను ఏదో దొంగలుగా, తప్పు చేస్తున్నటువంటి దోషులుగా నిర్ధారిస్తూ వారిపై ఇలాంటి కేసులు పెట్టడం భావ్యం కాదన్నారు. సమాజం కోసం అహర్నిశలు కష్టపడుతున్న జర్నలిస్టులకు బాగు కోసం ఏదో రకంగా ప్రభుత్వాలు ఉపయోగపడాలి తప్ప ఇలాంటి చర్యలకు ఉపక్రమించొద్దన్నారు. ఇలాంటి చర్యలకు భయపడకుండా సమాజంలో ఉన్న సమస్యలను ఇంకా బలంగా వెలికి తీసి ప్రజలకు తెలియపరచి ఆ సమస్యకు పరిష్కార దిశంగా ముందుకు కొనసాగుతామని అన్నారు. ఇప్పటికైనా జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయకుంటే మునుముందు ఇంకా ఆందోళన కార్యక్రమాలను వృద్ధుతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు చండూరు మండలం ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డ్ కార్మికులకి రావలసిన వేత్తనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (క్రైమ్ మిర్రర్) :** మేడ్చల్ జిల్లా మౌలాలి ఇండస్ట్రీ ఏరియా పరిధిలోని "ఆదిత్య పెట్రిసిల్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ సర్వీసెస్" కంపెనీ లో సెక్యూరిటీ గాడ్స్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా, మత్తులా, మున్నిలాల్, కుమార్, అజయ్, కమల్, సెక్యూరిటీ కార్మికులు, కొన్ని అనివార్య కారణాలవల్ల డ్యూటీ మానేశారు. సెక్యూరిటీ గాడ్స్ ఐదుగురు కార్మికులకు రావలసిన గత సంవత్సరం 2024, లో ఐదుగురికి కలిపి మొత్తం 1,20000/– "ఒక్క లక్ష ఇరవై వేలు" వేతనం ఇవ్వాల్సి ఉండగా ఆదిత్య పెట్రిసిల్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ సర్వీస్ కాంటాక్ట్, భీమ్ సింగ్, యదవ్ వేతనం ఇవ్వకుండా సెక్యూరిటీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పంపించేవాడు. సెక్యూరిటీ కార్మికులకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గాడ్స్ కి జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "ఆదిత్య పెట్రిసిల్ ప్రైవేట్ లిమిటెడ్" సెక్యూరిటీ మేనేజ్ మెంట్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ ముత్తుల, మున్నిలాల్, కుమార్, అజయ్, కమల్, గత సంవత్సరం "ఒక్క లక్ష ఇరవై వేల" వేతనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ కార్మికులకు రావాల్సిన వేతనాన్ని ఇప్పించారు. సెక్యూరిటీ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.



## నేలకొండపల్లి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు

**ముఖ్యఅతిథిగా మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్ మాదిగ**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** ఈరోజు నేలకొండపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది సభాధ్యక్షులు మాదాసు వెంకన్న మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు తక్షణమే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు పింఛన్లు పెంచకపోతే లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పొట్ట పింజర బాలస్వామి మాదిగ తోళ్ళ వెంకన్న మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి వడ్లమూడి హనుమంతురావు మాదిగ నేలకొండపల్లి టౌన్ అధ్యక్షులు గుండెపోంగు శ్రీకాంత్ మాదిగ విహెచ్పిఎస్ పాలేరు ఇంచార్జ్ కట్టెకోల వెంకటేశ్వర్లు గౌడ్ పాల్గొనడం జరిగింది

## ఈనెల 17 న నల్లగొండలో సాయుధపోరాట వారోత్సవాల ముగింపు సభ

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభను నల్లగొండలో ఈనెల 17 న నిర్వహించడం జరుగుతుంది అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు..మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు..నల్లగొండలో నిర్వహించే సభకు సిపిఎం మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు బృంద కారత్ హాజరవుతారని కమ్యూనిస్టులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మిరియాల భరత్ యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, వడ్లమూడి హనుమయ్య, కట్ట లింగస్వామి ,కొంక రాజయ్య, బొడ్డుపల్లి నరేష్,యాసరాణి వంశీ, యాట శ్రీకాంత్ పాల్గొన్నారు..




## రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బోయిన పల్లి డివిజన్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం ఆర్ ఆర్ నగర్ లో సి సి రోడ్డు పనులకు రూ.48 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని చేపట్టిన సీసీ రోడ్ల అభివృద్ధి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రములో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, నరేందర్ గౌడ్, మక్కల నరసింగరావు, ఇర్ఫాన్, హరినాథ్, మీరాజ్, అధికారులు గోవర్ధన్, ఆశ, తదితరులు పాల్గొన్నారు అనంతరం భాగ్యశ్రీ గార్డెన్ లో ఫ్రీ హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు



## ఎమ్మార్పీఎస్ విహెచ్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** ఎమ్మార్పీఎస్ ఇచ్చిన పిలుపుమేరకు మండల తాహసిల్దార్ కార్యాలయం ముట్టడిలో భాగంగా సోమవారం ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ నాయకులు తాసిల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాల్వాయి పరుశురాములు మాట్లాడుతూ వికలాంగుల వృద్ధుల చేనేత పెన్షన్దారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు 4000 వేల నుండి 6000, వృద్ధులకు చేయూత పెన్షన్ దారులకు 2016 నుండి 4000 ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనాటి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంతం, విహెచ్పిఎస్ నాయకులు కనకం వెంకన్న, ములకలపెల్లి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియ కొరకు రోడ్డెక్కిన అన్నదాతలు

**సంఘీభావం తెలిపిన సీపీఎం నాయకులు**

**టోకెన్ ప్రకారం యూరియా అందజేయాలని తహాసిల్దార్ ఆదేశం**

**. నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండల కేంద్రంలో అన్నదాతలు మరోసారి యూరియా బస్తాల కొరకు సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. దీనితో పెద్ద ఎత్తున వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. రైతులకు సంఘీభావంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి తో పాటు టిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. రైతుల ధర్నా విషయం తెలిసిన తాసిల్దారు శ్రీనివాసరావు రైతులతో మాట్లాడి క్యూ లైన్ లలో ప్రతి ఒక్కరికి టోకెన్ ఇవ్వడం జరుగుతుంది అని టోకెన్ లో యూరియా అందజేసే తేదీని కూడా ప్రకటిస్తారని ఆ తేదీ ప్రకారం అందజేయడం జరుగుతుందని తెలిపి ధర్నాను విరమింప చేశారు.





# విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు

**హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ లో ఉన్న మండల పరిషత్ పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవాలలో భాగంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్యయ అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ శ్రీనివాసరావు షీల్డ్ లు బహూకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, అక్షర జ్ఞానాన్ని అందించి, అజ్ఞానపు చీకట్లను తొలగించి, బంగారు భవిష్యత్తుకు బాటలు చూపి, తరగతి గదుల్లో దేశ భవితను తీర్చిదిద్దే మార్గదర్శకులు ఉపాధ్యాయులని అన్నారు. మంచి చెడులను బోధించి, మానవత్వంగా ఉండాలని సూచించే గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపి వారి ఘనంగా సత్కరించి, సన్మాదించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు, ఉపాధ్యాయులు మధుసూదన్, సాబర్ ఆలీ, కుమార్, సువర్ణ, స్వప్న, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రైమరీ స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం ఫ్లోరింగ్ నిర్మించిన నరిడికో వెస్ట్ జోన్ బిల్డర్ అసోసియేషన్.

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్బీ కాలనీ రోడ్ నెంబర్ -2 అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మీనా కుమారి తమ పాఠశాల విద్యార్థులకు సౌకర్యార్థం పాఠశాల ప్రాంగణంలో ఫ్లోరింగ్ కొరకై కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నరిడికో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను కోరారు. వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ వారి ఆర్థిక సహాయంతో ఫ్లోరింగ్ నిర్మించి సోమవారం అసోసియేషన్ చైర్మన్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ బిల్డర్ అసోసియేషన్ వారు ప్రతి ఏటా చేసే సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు ఫ్లోరింగ్ నిర్మించబడినదని, విద్యను బోధించే ఒక వాలంటరీ సంవత్సరం పాటు జీతభత్యం అసోసియేషన్ ద్వారా అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరిడికో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి .లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ కె .వి .ప్రసాద్ రావు, ట్రెజరర్ కొర్రపాటి సుభాష్ బాబు మరియు సభ్యులు డి . కోటేశ్వరరావు, ఎం . పవన్ నాయుడు, కే . లక్ష్మీపతి రాజు, పేరలి ఏబు, కే .శ్రీనివాసరావు మట్ట రమేష్ , కట్ట వెంకట్రావు, అద్దంకి సురేష్, ఎన్ . దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చెన్నై సిల్క్ తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు

**బై వన్ గెట్ వన్ ఆఫర్, 50% ప్రత్యేక డిస్కౌంట్ ఇస్తున్నాము**

**దసరా, దీపావళి ఫెస్టివల్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి**

**స్టోర్ మేనేజర్ నాగేందర్**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (క్రైమ్ మిర్రర్) :** చెన్నై సిల్క్స్, శ్రీ కుమరన్ గోల్డ్ అండ్ డైమాండ్స్ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకమైన ఆఫర్స్ ను అందజేస్తున్నట్లు స్టోర్ మేనేజర్ నాగేందర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి వై జంక్షన్ లోని ది చెన్నై సిల్క్స్ షో రూమ్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తొమ్మిదవ వార్షికోత్సవాన్ని, దసరా, దీపావళి పండుగ లను పురస్కరించుకొని తమ దగ్గర ఉన్న కలెక్షన్స్ లో సారీస్, లేడీస్ వేర్, చిల్డ్రన్స్, మెన్స్ వేర్తోపాటు వివిధ వాటిలో బై వన్ గెట్ వన్, కాంబో ఆఫర్స్, 50% ప్రత్యేక డిస్కౌంట్ లను వినియోగదారులకు అందజేస్తున్నట్లు వారు వెల్లడించారు. రాబోయే దసరా దీపావళిని వరకు ఫెస్టివల్ కలెక్షన్లు కూడా అందుబాటులోకి తెచ్చామని వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ ఆఫర్లు కూకట్ పల్లి వై జంక్షన్ లోని ది చెన్నై సిల్క్స్ షోరూం తో పాటు మెహదీపట్నంలో ఉన్నటువంటి స్టోర్ లో కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. వినియోగదారులందరూ స్టోర్ను సందర్శించి అద్భుతమైన కలెక్షన్లను కొనుగోలు చేయాల్సిందిగా వారు కోరారు.. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ పబ్లిక్ రిలేషన్ యోగానంద శర్మ ఏజీఎం రవికాంత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి లో సేవా పక్షం కార్యక్రమాల సన్నాహక సమావేశం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కన్వీనర్ శ్రీకర్ రావు అధ్యక్షతన ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్షం కార్యక్రమాల సన్నహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు హాజరై మాట్లాడారు. మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజుల పాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలను డివిజన్ వారిగా విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అన్ని డివిజన్ కేంద్రాల్లో జాతీయ జెండాలు ఎగురవేయాలని, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు 15 రోజుల పాటు బిజెపి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించనున్న "సేవాపక్షం"లో భాగంగావిజన్ వారిగా మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్ చేపట్టడం, రక్తదానం, సెప్టెంబర్ 21న నెక్లెస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి నమో యువ రన్ 3కే మారథాన్ మాదకద్రవ్య రహిత దేశంగా మార్చాలన్న సంకల్పంతో రన్ ఏర్పాటు చేయడమైనది. అక్టోబర్ 2న గాంధీ జయంతి వేడుకలను కూడా జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రవి కుమార్, శంకర్ రెడ్డి, మహేందర్, అభిషేక్ గౌడ్, హరి ప్రసాద్, శివరంజన్, రమేష్, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# హత్నూర తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

**యంయస్పి జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్ మాదిగ**

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 15:** పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ మండల ఇంచార్జీ నల్లోల్ల మొగులయ్య మాదిగ ఆధ్వర్యంలో హత్నూర తహశీల్దార్ కార్యాలయన్ని ముట్టడించారు. ఈకార్యక్రమనికి ముఖ్య అతిధులుగా ఎమ్మెస్పీ జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్ మాదిగ హాజరై మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గత ఎన్నికల సమయంలో తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వికలాంగులకు రూ. 6000 వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులకు రూ. 2000 నుండి రూ.4000 పెంచుతానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేసిందని అన్నారు. కాని ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచిన ఇప్పటివరకు ఇచ్చిన మాటప్రకారం పెన్షన్లు పెంచలేదని అన్నారు. ప్రస్తుతం వస్తున్న పెన్షన్ ఏమాత్రం సరిపోవడం లేదని ప్రస్తుత నిత్యవసర ధరలు విపరితంగా పెరగడంతో పెన్షన్ దారులు ఇబందులు పడుతున్నారని మాండ్డిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ పెరిగింది ఈక్కడ సూర్యుడు అక్కడ మొలిసిన అక్కడ సూర్యుడు ఎక్కడ మొలిసిన ఏదిఏమైన పెన్షన్ పెంచితీరుతానని రేవంత్ రెడ్డి అన్నారని మరి ఏమైంది అని ప్రశ్నించారు. ఇచ్చినమాటకు కట్టుబడి నిస్సహాయస్థితి నిరాధరన వల్ల ఇప్పటికే ఎన్నో అవమానాలు అవహేలనలు ఎదురుకొంటున్న అందవికార వికలాంగులు వృద్దులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల యొక్క దినమైన పరిస్థితిని అర్థం చేసుకొని పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలిపిచేటి ఎల్లయ్య మాదిగ, ఎర్రోళ్ల రాజు మాదిగ, వికలాగులు వృద్దులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారులు పాల్గొన్నారు.

